వెంకట్రావు వ్రాసిన మూడు పంక్తు ॰ చదువుకున్నప్ప
ట్నించీ వనజ మనస్సు మనసు ో లేదు. అంతలా
వనజ మనస్సుని అల్లకల్లోలం చేయగ నంతటి కవిత్వం,
వెంకట్రావు వ్రాయనేలేదు. మూడు క్తుల్లోని సారాంశం
"వనజగారూ! మీకేమీ అభ్యంతరం కపోతే మనం పెళ్ళి
చేసుకుందాం." అది వందసార్లు చదు న్నా ఆ వాక్యంలో
వ్యంగ్యం కానీ, ఆరాదన కానీ ఇంక రచయితలు వర్ణించే
టంత అద్భుత సౌందర్య మధుర భావా కానీ ఆ వాక్యంలో
కల్పించలేదు వనజకు. వనజ, కాలేజీ చదివే ఆడపిల్లలకి
మగపిల్లలు ప్రేమలేఖలు వ్రాస్తారని న్నది. ఆమె నాలు
గేళ్ళు కాలేజీలో చదివింది. అత్యంత ందరమైన యువతి
కాకపోయినా చామనచాయలో పొడుకి తగ్గ వళ్ళుతో ఆకర్ష
ణీయంగానే వుండేది. తోటి విద్యార్థి లు తమకి వచ్చిన
ప్రేమలేఖలను గురించి చర్చించుకుం వుండేవారు. తనకి
ఎవరూ ఉత్తరాలు వ్రాయరేమిటి? తనలో తనే అను
కుంటూ వుండేది. క్లాసులో తెలివ విద్యార్థినిగా పేరు
వుండేది వనజకి! మరీ అంత సిన్సి ర్‌గా చదివే విద్యార్థి
నితో చిలిపితనంగా ఆటలాడటం చ్చకేమో! మరి ఏ
విద్యార్థీ ఆమెకు మారుపేర్లు పెట్టటం కానీ, ప్రేమలేఖలు
వ్రాయటం కానీ చేసేవారుకాదు. విద ర్థినీ జీవితం ముగియ
గానే ఈ ఆఫీసులో ఉద్యోగం ద కింది. అప్పట్నించీ
అంటే ఇంచుమించు పదహారేళ్ళ మాటగా ఉద్యోగం
చేస్తోంది. ఆఫీసులో కూడా తోటి ద్యోగస్థులు ఆడా మగా
చాలా మంది వున్నా వనజపట్ల గౌ ంతోటి కొంతమందీ,
వనజ ముభావంగా వుండటంవల్ల ొంతమందీ ఆమెతో
చనువుగా వుండరు. తోటి స్త్రీ ఉ ్యగినులంతా పెళ్ళయి
సంసారాలు చేసుకుంటున్నవాళ్ళు. ళ్ళ పిల్లల చదువులు,
భర్తల ఉద్యోగాలూ, ఇంట్లో వ దే ఈతిబాధలూ, ఆ
కబుర్లతో వనజ కేమీ సంబంధం కానీ, ఆసక్తి కానీ
వుండవు. అంచేతే తోటి స్త్రీ ఉద్యోగినులతో ఆట్టే
బాతాఖానీ వేసేదికాదు. మగవాళ్ళు కూడా ఇంచు మించు
ఇల్లాంటి సంసార తాపత్రయాల ోటే వుండేవాళ్ళు. ముప్ఫయ్
ఆరేళ్లు దాటుతోన్న వనజ 'అవి హిత' అని అందరికీ తెలుసు.
"ఎవర్నో ప్రేమించి వుంటుంది. ందుకనే పెళ్ళి చేసుకోలేదు" అని
కొంతమందీ, "పెళ్ళయితే గ్లామర్ ండదు అని భయం" అని కొంత
మందీ, "గర్వం ఎక్కువ. రో ేకో పట్టుచీర కట్టుకునివస్తుంది.
ఈవిడ్ని భరించాలంటే జిల్లా కలెక్ట యినా కష్టమే!" అని మరొకరూ
వాళ్ళల్లో వాళ్ళు గుజగుజలాడేవాళ్ళు. వనజ ఆఫీసు పని చాలా శ్రద్ధగా
చేసేది. అనవసర ప్రసంగాలు చే బం, ఆఫీసరు దయకోసం ప్రాకు
లాడటం చేసేదికాదు. అల్లాంటి నజకు అంత ధైర్యంగా, సాహ
సంగా వెంకట్రావు ఆ మూడు పంక్తుల ఉత్తరాన్ని వ్రాసాడు.
వెంకట్రావు వనజ ఆఫీసుకు ట్రా ్స్ఫర్ అయి వచ్చి రెండేళ్లు అవు
తోంది. ఈ రెండేళ్ళలో వనజ, ంకట్రావు రెండుమూడుసార్లకన్న
ఎక్కువ మాట్లాడుకోలేదు. వెం ట్రావులో ఈ అభిప్రాయం ఎల్లా
కలిగిందా అని ఆశ్చర్యపోయింది నజ. ఇంటికి రాగానే తల్లి రావమ్మ



టిఫిన్, కాఫీ ఇచ్చింది. అవి తిని తన గదిలోనికి వెళ్ళిపోయింది. అద్దం ముందు నిలబడి జుట్టు విప్పుకుంది. మళ్ళీ వెంకట్రావు వ్రాసిన పంక్తులు జ్ఞాపకానికి వొచ్చేయి. కళ్ళజోడు తీసి బల్లమీద పెట్టింది. కళ్ళజోడు వుంటే ముఖానికో గంభీరత, పెద్దరికం వస్తుంది. అది తీసెయ్యగానే చారెడు కళ్లు కాటుకతో మిలమిల్లాడుతూ ముఖంలో ఒక వింత సోయగం వచ్చింది. నొక్కునొక్కుల జుట్టు, చక్కని జడ! ఆఫీసుకు వెళ్లేటప్పుడుమటుకు వాల్జడ వేసుకోదు. జడని మెలితిప్పి ముడి చుట్టుకుంటుంది. ఇప్పుడు వదులుగా జడ వేసేసుకుంది. బాత్ రూంకి వెళ్ళి స్నానంచేసి వచ్చి ఇస్త్రీబట్టలు కట్టుకుంది. తన గదిలో ఫాన్ వేసుకుని పేముకుర్చీలో కూర్చుంది విశ్రాంతిగా. హాలులో తల్లి ఎవరితోనో మాట్లాడుతోంది. ఆవిడకు ఇరుగూపొరుగూతో స్నేహాలు ఎక్కువ. కూతురు ఆఫీసుకు వెళ్లిపోతే రోజంతా ఒక్కర్తీ గడప లేదు. నారాయణగారు రిటైరయినా ఒక చోట అంటూ స్థిరంగా

వుండటంలేదు. స్నేహితులనీ, చుట్టాలనీ, కొడుకు ఇళ్ళకీ, కూతుళ్ళ ఇళ్ళకీ తిరుగుతూంటారు.

"ఏం చేస్తున్నావమ్మాయీ!" అంటూ గదిలోనికి వచ్చేరు నారాయణ.

"రండి నాన్నా!" అంది వనజ. ప్రక్కనే వున్న ఇంకో పేము కుర్చీలో కూర్చుంటూ "పెద్దన్న జాబు వ్రాసాడు!" అన్నారు. తండ్రి ఎందుకు వచ్చారో తెలుసు వనజకు.

"మిమ్మల్ని రమ్మన్నాడా నాన్నా!" అంది.

"అవును. చూడాలని వుందిట! అమ్మ ఎలాగూ నిన్ను వదిలి వెళ్ళదు." అన్నారు బట్టతల తడుముకుంటూ.

"సర్లెండి. దసరా పండుగకు అక్కా, పక్క పిల్లలూ వస్తామని వ్రాసారు. పెద్దన్న పిల్లల్ని కూడా రమ్మని వ్రాయండి. వాళ్లు వెళ్లేటప్పుడు వాళ్ళతో వెళ్దురుగాని!" అంది వనజ.

"సరేనమ్మా! ఇంకా దసరా ఇరవై రోజులుందికదా! నా చిన్ననాటి స్నేహితుడు విశ్వనాథం మనుమడికి ఉపనయనం చేస్తున్నాడుట 'తుని'లో. వెళ్ళివస్తాను." అన్నారు.

"సర్లెండి." అంది వనజ. నారాయణగారు తన గదిలోనికి వెళ్ళి జరీ పంచెలు, పిల్కా లాల్చీలూ ఇస్త్రీ చేసుకోవటంలో మునిగి పోయేరు. దసరా పండుగ అంటే గుర్తుకి వచ్చింది. వనజకు విరుడు దసరా రోజుల్లోనే వెంకట్రావు వెంట వాళ్ళింటికి వెళ్ళింది. విజయ దశమి ఇంక వారం రోజుల్లోకి వచ్చిందనగా, వెంకట్రావు చిన్నచిన్న ప్రింటెడ్ కార్డులు తెచ్చి, ఆఫీస్ స్టాఫ్ అందరికీ వరసగా ఇస్తున్నాడు. వనజక్కూడా ఇచ్చాడు.

"ఆవిడ కిచ్చినా ఒకటే, ఇయ్యకపోయినా ఒకటే!" అంది లీల.

"అదేం?" అన్నాడు వెంకట్రావు.

"ఆవిడ ఎక్కడికీ రాదు!" అంది లీల.

"ఏమండీ రారా?" అన్నాడు వెంకట్రావు.

"ఏమిటీ!" అంది పరధ్యానంగా వనజ.

"మా చెల్లాయిల కూతుళ్లు నవరాత్రికి బొమ్మల కొలువు పెట్టున్నారు. ఏదో ఒక రోజు పేరంటానికి రండి!" అన్నాడు.

"అల్లాగే లెండి!" అనేసింది వనజ.

ఆఫీసు అవర్స్ అయినాక బయటికి వచ్చేస్తూంటే "నిజంగా వస్తున్నారా వెంకట్రావుగారింటికి?" అంది లీల. నవ్వుతూ వెళ్తుంది. ఎందుకో క్యూరియాసిటీ! పళ్ళు మండింది వనజకు.

"ఏం పేరంటానికి వెళ్ళటానికేమన్నా ప్రత్యేకమైన అర్హత లుండాలా?" అంది.

"అబ్బే! అది కాదు. మీరు మన ఆఫీసులో ఎన్ని బోలెడన్ని సార్లు ఫంక్షన్స్‌కి పిలిచారు. మీరు ఎక్కడికీ వెళ్ళలేదు. ఆఫీసువాళ్ళతో మీకు స్నేహసంబంధాలు పెట్టుకోవటం అట్టే ఇష్టం వుండదని గ్రహించాము." అంది లీల. ఆమె తన మారేజ్‌డే పార్టీకని ఒకటి రెండు సంవత్సరాలు పిలిచింది. వనజ వెళ్ళలేదు. అప్పట్నుంచి తమ ఇంట్లో ఫంక్షన్స్ అయినా వనజను పిలవటం మానేసింది.

"నాకు అల్లా వెళ్ళకూడదని నియమాలేం లేవు మర్చిపోయి, ఏవో అడ్డంకులు రావటంవల్లా వెళ్ళలేకపోతే అల్లా అనుకుంటున్నారన్నమాట." అంది వనజ.

"పెద్ద ఇబ్బంది అంటూ పోజులిస్తుంది. ఇంట్లో ఈవిడ చేసే రాచకార్యాలు ఏమున్నాయో!" అంది కాంతి

"ఆవిడ అన్నలూ వదినలూ, అక్క కూతుళ్ళూ, అన్న కొడుకులూ ఎవళ్లో ఒకళ్లు పురుళ్ళకో, పుణ్యాలకో, చదువులకో, సంబంధాలకో వస్తూనే వుంటారు. సంపాదించి పోసేది వనజ. వండి వార్చటానికి తల్లి వున్నది. అంచేత ఏమవసరం వచ్చినా వాళ్ళింటిమీదకు వచ్చి పడ్తూవుంటారు సహోదరులు" అంది రమణ.

"నీకెల్లా తెలుసు?" అంది లీల.

"మా అన్నయ్య క్లాసుమేటు వనజ. మా వదిన పుట్టిల్లు వీళ్ళ ఇంటిప్రక్కనే! వదినకూ, ఈవిడకూ చిన్నప్పటి స్నేహం వుంది." అంది రమణ.

"ఇన్నేళ్లయినా పెళ్లెందుకు కాలేదు!" అంది శాంత.

"ఏమో మరి! చేసుకోకూడదనుకుందేమో!" అంది లీల.

విజయదశమి రెండు రోజుల్లోకి వచ్చింది. ఆ రోజు సాయంత్రం ఆఫీసు వదిలి ఇవతలికి వస్తోంటే "వనజగారూ!" అంటూ వొచ్చాడు వెంకట్రావు.

"ఏమిటి?"

"పేరంటానికి వొచ్చారుకారేం? ఇప్పుడు రండి. మా ఇల్లు చూపిస్తాను."

"రేపు వస్తానులెండి. బజారులో పని వుంది."

"బజారుకు నేనూ వస్తానులెండి. పేరంటానికి వచ్చెయ్యండి."

ఇంక మరీ అంతలా అంటోంటే బాగుండదని అతనితో వాళ్ళ ఇంటికి వెళ్ళింది. వెంకట్రావుకి ఇద్దరు చెల్లెళ్లు, భర్తలతో వచ్చి వున్నారు. ఒక్కొక్కళ్ళకి ఇద్దరేసి కూతుళ్లు, ఒక్కొక్క మగపిల్లవాడు వున్నారు. ఆడపిల్లలు ఓణీలు వేసుకుంటున్నారు, వనజని పలకరించి కూర్చోబెట్టారు వెంకట్రావు మేనకోడళ్ళు. అక్కడున్నవాళ్ళల్లో చాలా మంది వాళ్ళింటికి ఇరుగూపొరుగూ వున్నవాళ్లే!

"మాకూ ఈ వూరు కొత్తేనండీ! మా అన్నయ్యకి ఈ సంవత్సరమేగా బదిలీ అవుత!" అంది కాత్యాయని. వెంకట్రావుకి పెద్ద చెల్లెలు ఆమె. చిన్న చెల్లెలు విశాల పెరట్లో వున్న నన్నజాజిపూలు కోసి మరువం, కనకాంబరాలతో చిన్న మాలకట్టి తెచ్చి వనజ కిచ్చింది. ఆమెతో ఏం మాట్లాడాలో వాళ్లకు తోచలేదు. తమకన్నా పెద్దదయినా, వనజ చదువుకుని ఉద్యోగం చేస్తోంది. అక్కడికీ, వనజ చేతిగాజులు ఎక్కడ చేయించారనీ, చీర ఎంతకు కొన్నారనీ ఏవేవో కాసిని మాటలు మాట్లాడారు. ఇల్లంతా చూపించారు. కాఫీ, ఫలహారం ఇచ్చారు.

"నిన్న మీరు వొచ్చేరు కాదు. మీ ఆఫీసువాళ్లంతా నిన్నే వచ్చారు, మళ్ళీ రేపు వస్తామన్నారు." అంది విశాల.

"అల్లాగా! మరి మీ వదినగారెక్కడ?" అంది వనజ.

ఇద్దరు చెల్లెళ్ల తిరుగుతూన్నా ఆ ఇంట్లో ఏదో లోపంగా వుంది వనజకు.

"అరె! మీకు తెలీదా" అంది కాత్యాయని.

"ఏమయింది?" అంది వింతగా. చనిపోయిందో లేక పుట్టింటికి వెళ్ళిందో! తనకెలా తెలుస్తుంది! అనుకొంది వనజ.

"మా అన్నయ్య పెళ్ళి చేసుకోలేదు." అంది విశాల. వనజకు

ఇక అక్కడ కూర్చో బుద్ధవలేదు. నకీ ఇంకా పెళ్ళికాలేదు. వీళ్ల వేపే సవాలక్ష ప్రశ్నలకు జవాబులు ... కి చెప్ప బుద్ధికాదు.

"చాలా ఆలస్యం అయింది. ఇంక వెళ్తాను." అంటూ లేచింది.

"నేమా వస్తాను. అక్కడి... క!" అంటూ కూడా బయలు దేరాడు వెంకట్రావు.

"రేపు మన ఆఫీసులో చ... ఇంటరెస్టింగ్ టాపిక్ అవుతుంది, మీరు మా ఇంటికి రావటం!' అన్నాడు.

"నేను మర్చిపోతానంతే! ర...ాడదని కాదు."

"మీరు బజారుకు వెళ్ళాలన్నా...?"

"అవును. పిల్లలకి రెడీమేడ్ దుస్తులేమైనా తీయాలి!"

"పిల్లలా, ఐ మీన్ మీకు... '

వనజ నవ్వింది. "మా అ...లకి, అన్నలకి పిల్లలున్నారు. పండుగకి వచ్చారు కదా! ఏమన్నా ...లు తీయకపోతే బాగుండదు."

"అంతేకదా!" ఇద్దరూ రెడీ...డ్ దుస్తుల షాపులోనికి వెళ్లారు. వెంకట్రావు తన చెల్లెళ్లకి చీరలు ...కున్నాడు, వనజ తమ ఇంటిలోని పిల్లలకి బట్టలు తీసుకుంది.

"మీరేమీ తీసుకోరేం?" అ...న్నాడు వెంకట్రావు.

"నాకు చాలా కొత్త చీరలు ...న్నయి." అంది.

"అయినా పండుగ బడ్జెట్... తీసుకోకపోవటమేమిటి? మీరు కూడా తీసుకోండి! అందరికీ కొన్నా...క కదా?"

"మీకు తెలియదు. ఇంట్లో నేను ఒక్కదాన్నీ తీసుకుంటే బాగుండదు. మా వదినలు ఇద్దరు... అక్కలు ముగ్గురూ ఉన్నారు. ...త అమ్మగారున్నారు. మొత్తం ...రు చీరలు తీసుకోవాలి!"

"ఓహో!" అన్నాడు.

"అవును! అన్నట్లు మీరే... తీసుకోరేం?"

"మీ సమస్యే నాదీనూ!"


"అంటే?"

"మా బావమరుదులిద్దరూ ...న్నారు. వాళ్ళకి కొనకుండా నేను కొనుక్కోవటం బాగుండదు. చె...ళ్లకి పసుపుకుంకం, చీర ఇవ్వటం పదాచారం. తప్పనిసరి. వాళ్లకి ...క్కవరకం కొంటే బాగుండదు. ఎక్కువ ఖరీదు కొనటానికి 'పర్...పర్మిషన్ ఇయ్యదు." అన్నాడు.

ఇద్దరూ నవ్వుకున్నారు. ఆ సంగతి గుర్తుకి వచ్చింది వనజకు. తర్వాత చాలా రోజులకి ఒకసారి థియేటర్...కలుసుకున్నారు. ఆ రోజు ఆదివారం. ఆదివారాలు చాలా పనుల...టాయి వనజకు. ముఖ్యంగా చాకిరేవు పని పెట్టుకుంటుంది. వారాని... నాలుగు చీరలు తీస్తుంది. ఆ చీరలు అన్నీ ఉతికి ఆరేసి, ఇస్త్రీ చేసుకు... ఇంకో నాలుగు చీరలు ఈ వారం తీస్తుంది. నాలుగు లంగాలు. ఎని...ది జాకెట్లు, ఇవి అన్నీ ఉతుక్కుని అభ్యంగనం చేసి భోజనం చేసే...రికి పదకొండు గంటలవుతుంది. తర్వాత చిరిగిన జాకెట్లు ఏమ...వుంటే చూడటం, బిగుతయిన జాకెట్లు వదులుచేసుకోవటం, వద...యిన జాకెట్లు బిగుతుచేసుకోవటం, హుక్స్ వూడిపోతే కుట్టుకోవట... చేసుకుంటుంది. కాస్సేపు నిద్రపోతుంది. ఇంక రెండు గంటలర...్యక తోచకపోతే పిక్చర్‌కి వెళ్తుంది.

"ఒక్కరే వచ్చారా?" ...టూ పలకరించాడు వెంకట్రావు.

"ఎవరు?" అన్నట్లు ప్ర...ర్థకంగా చూసింది.




"దచ్చాం! అప్పుడే మర్చిపోయేరా? నేను వెంకట్రావునండీ! ఒకసారి మా ఇంటికి పేరంటానికి కూడా వచ్చారు."

"ఓహ్ మీరా!" అంది వనజ.

"రోజూ చూస్తూ కూడా ఎల్లా మర్చిపోతారండీ, బాబూ!"

"నేను మిమ్మల్ని రోజూ చూస్తున్నానా?"

"అదేనండీ, మీ సీటుకి ఎదురుగానేగా నా సీటూ?"

"అల్లాగా! నేను అట్టే గమనించలేదండీ!"

"ఎప్పుడూ పరధ్యానంగా వుంటారు మీరు?" అన్నాడు.

అదేదో పాత తెలుగు సినిమా! సంగీతం అంటే ఇష్టం వెంకట్రావుకి. అంచేత వచ్చాడు, జనం అట్టే లేరు. పిక్చరు అయినాక.

"ఎల్లాగుంది పిక్చరు?"

"ఏదో కాలక్షేపం! ఓన్లీ ఫర్ టైం కిల్లింగ్‌కి వస్తూవుంటాను పిక్చర్లకి! వాట్లమీద నా అభిప్రాయాలకి విలువేమిటి?"

"భలేవారే! ఎవరయినా కాలక్షేపంకోసమే వస్తారు. అయినా సంగీతం, సీనరీస్, యాక్టింగ్ అంటూ ఏదో ఒకటి నచ్చినది వుండాలిగా!"


"అల్లాంటిది సినీ అభిమానులకి వుంటుంది. ఫలానా సినిమా రిలీజయిన వెంటనే చూడకపోతే బ్రతకలేము అనుకుంటూవుంటారు. నా కల్లాంటి వెర్రిలేదు. నెలకి, రెండు నెలలకి ఏమీ తోచకపోతే మాట్నీలకి వస్తూ వుంటాను. ఇంటికి వెళ్లేలోగా సినిమాలోని సంఘటనలూ సంగీతమూ, సుందర దృశ్యాలూ, మర్చిపోతూ వుంటాను." అంది వనజ.

"భలేవారే మొత్తానికి విచిత్రమయినవారు.' అన్నాడు వెంకట్రావు.

"అదేమిటి మీరు ఇటు వస్తున్నారు? మీ ఇల్లు ఇటు కాదుగా!" తనతోపాటు నడిచివస్తున్నతన్ని చూసి అంది.

"ఇటు కాదులెండి! ఏమిటో పరధ్యానంగా నడిచేస్తూన్నాను. మీ ఇంటిదాకా తోడు వస్తాను పదండి!"

"నాకు తోడెందుకు? ఇంకా ఏడు గంటలన్నా కాలేదు. నేను



ఒక్కర్తినీ వెళ్లగలను.''

''మరీ కాస్త అయినా మొహమాటం లేద మీకు!''

''అదేమిటండోయ్!''

''కాకపోతే ఏమిటండీ! చెట్టంత పెద్ద నిషిని పట్టుకుని ఇంటికి వస్తానంటే వద్దు పొమ్మంటున్నారు!''

''నేను రావద్దన్నానా!''

''ఇప్పుడేగా! నేను ఒక్కర్తినీ వెళ్ళగలన అన్నారూ!''

''ఓహ్ అదా! చూడండి! నేను పదహా ళ్ళబట్టీ ఉద్యోగం చేస్తున్నాను. రాత్రి ఎంత ఆలస్యం అయినా ! ిగార్డు లేకుండానే నేను ఇంటికి వెళ్ళిపోయేదాన్ని! కేవలం నాకు తో కోసరం అయితే మీ 'టైం' వేస్టుచేసుకోవటం ఎందుకని అన్నానం ''

''నాకూ పద్దెనిమిదేళ్ళ సర్వీసు వుంది. ంత కాలంలోనూ నేను ఎవరికీ బాడీగార్డు అవటానికి ప్రయత్నం ! చులేదండోయ్!''

ఇంతలో వెంకట్రావు దూరపు చుట్టం ఒకరు కన్పి ), వెంకట్రావుని మాటల్లోకి దింపాడు. ''వస్తానండీ!'' అంటూ వ ఇంటికి వచ్చే పింది. వెంకట్రావు వనజ తన గురించి ఏమన్నా ఁడుగుతుందేమో అనుకున్నాడు. ఆమె ఏమీ అడగకపోవటం గురి పరిశీలించతగిన వ్యక్తే! అనుకున్నాడు. దగ్గిరదగ్గిరగా నలభై ఏళ్లు ఃన్నాయి. ఇంకా సంసారం అంటూ ఏర్పరచుకుందామనే కోరిక ంతనిలో కలగక పోవటం అతని బంధువులందరికీ దుగ్గగానే వుంది. తనితోటి చదువు కున్నవాళ్ళు, తోటి ఉద్యోగస్థులు పిల్లలకి పెళ్ళి యత్నాలు చేస్తు న్నారు. మంచి ఉద్యోగం వుంది. సంస్కారం ష ది. ముఖ్యంగా ఆడవాళ్ళంటే వాచిపోయినట్లు వెకిలితనం ప్రదర్శిం ంతటి నిగ్రహం వుంది. అందుకనే వెంకట్రావుతో స్నేహం చేం ానికి ఆడవాళ్ళు కాని, సంసారాల్లో ఇరుక్కుపోయిన మగవాళ్లుకాని నుపడరు. ఒక పండుగకి వచ్చి వెళ్లతూన్నప్పుడు, చెల్లెళ్ళు, బావమర ంలూ విశ్రాంతిగా హాలులో భోజనాలుచేసి కూర్చున్నారు.

''ఏమండీ బావగారూ! మా వాణికి పెళ్లి చే ాలండీ! సంబం ధాలు చూడకూడదూ!'' అన్నాడు కాత్యాయని భర్త ాగారావు.

''మా రాజికన్నా చిన్నే కదా మీ వాణి అన్నకారూ! అప్పుడే పెళ్ళి తొందరా! రాజికి చేసెయ్యాలిఈ సంవత్సరం. పోనీ మీరే చేసుకోకూడదా రాజీని. ఏమే రాజీ మామయ్యగార్ని పెళ్లి చేసుకుంటావా?'' అన్నాడు కేశవ, విశాల భర్త.

''ఛచ!'' అంది రాజి.

''ఏమే! పట్టు లంగాలు, జార్జెట్ వోణీలూ అడిగి కొనిపించుకుని కట్టుకుని కులకగలవుగాని పెళ్ళి చేసుకోలేవా! అమ్మమ్మతో చెప్తాను వుండు నీ పని!'' అంది విశాల నవ్వుతూ.

''ఏమిటా వేళాకోళం విశాలా! అదసలే సిగ్గుపడుతోంది.'' అన్నాడు వెంకట్రావు.

''అయినా అన్నయ్యా ఎన్నాళ్ళీ ఒంటరితనం! నువ్వు కూడా పెళ్లి చేసుకోకూడదూ! ఇన్నాళ్ళూ అమ్మ అన్నీ నీకు వండిపెట్టటానికి వుండేది. పెద్ద వదిన పిల్లలతో చేసుకోలేదని అన్నయ్య పంపమంటే పంపేసావు. మరి నీకు ఎన్నాళ్లీ హోటలు భోజనం పడుతుంది చెప్పు!'' అంది కాత్యాయని.

''వంటకోసరమైనా పెళ్లి చేసుకోవాలి అంటావు.''

''నవ్వులాటకాదు బావగారూ! వంటకోసం, ఇంకా ఇతరమైన అవసరంకోసం కాదు పెళ్ళి. జీవితం రథంలాంటిది. చాలా దృఢంగా బలంగా వుంటుంది. దాన్ని కాలమనే రోడ్డుమీద లాగటానికి తోడు ఒకటి అవసరం. ఇద్దరూ కలిపి జీవితరథం లాగితే కాలమనే రోడ్డుమీద చరచరా వెళ్ళిపోతుంది. ఈ సంసారబంధం. 'కాలం' త్వరితంగా గడపటానికి వ్యక్తులకి ఎంతో ముఖ్యం!'' అన్నాడు కేశవరావు నచ్చచెప్తున్నట్లుగా.

''నాకూ చేసుకుందామనే వుంది. కాని నాకు పిల్లనిస్తానని ఎవరూ రావటంలేదు.'' నవ్వాడు వెంకట్రావు.

''అబద్ధం! నేను మా 'రాజీ'ని ఇస్తాను. చేసుకోండి!'' అన్నాడు కేశవరావు.

''అవున్రా అన్నయ్యా! నీకేం వయసు మీరిందా! రాజికి పద్దెనిమిది నిండుతున్నాయి. చీరలు కట్టక కానీ, కట్టితే పాతికేళ్ల దానిలా వుంటుంది.'' అంది విశాల.

''ఆ మాటకు వస్తే మా వాణి రాజికన్నా ఏపుగా వుంటుంది. రాజికన్నా ఒక్క సంవత్సరమేగా చిన్న! వాణినన్నా చేసుకోవచ్చును'' అంది కాత్యాయని.

''అంత వేళాకోళంగా వుందన్నమాట మీకు!'' అన్నాడు వెంకట్రావు.

''నా కళ్లముందు పిల్లలు, నేను ఎత్తుకుని ఆడించిన పిల్లలు. వాళ్లని ఎల్లా పెళ్లాడుతాననుకున్నార్రా! కాబీ, విశాలా మీరు మీ పెళ్లిళ్లప్పుడు ఎల్లా వున్నారో మీ కూతుళ్లు కూడా నాకు ఇప్పుడు ఆనాటి మీలాగే కన్పించుతున్నారు. వాళ్లకి ఈడూజోడూ అయిన మగపిల్లలే కరువయ్యేరా!'' అన్నాడు మళ్లీ.

''అదంతా ఎందుకులెండి బావగారూ! మీరు సరేననండి. మీకు ఈడుఅయిన అమ్మాయిల వివరాలు నేను సేకరించుతాను. చదువులనో,

సంగీతాలనో, కట్నాలు ఇచ్చుకోలేకనో, కోరిక‹ అంత స్థులవి చేరుకోలేకనో ఈ రోజుల్లో ముప్ఫయే › ఏళ్ల పెళ్లి కాని యువతులు బోలెడు మంది వున్నార నేను వాకబుచేసి వ్రాస్తాను.'' అన్నాడు జోగారావు.

''ఇన్నాళ్ళ బట్టీ ఉద్యోగం చేస్తున్నారు. ఎవళ్ల యినా ప్రేమించేయలేకపోయేరా!'' అన్నాడు కేశవరావు


''నా ముఖం! ఆడవాళ్లని చూస్తే నాకు ్నవ్వ కూడా రాదు. ఇంక ఎవర్ని ప్రేమించ మం‹ రూ!'' అన్నాడు వెంకట్రావు. వాళ్ళు వెళ్లేటప్పుడు రి మరీ చెప్పేరు. పెళ్లి సంగతి ఆలోచించమని. చై ్దరూ కన్నీళ్లు పెట్టుకున్నారు.

''అన్నయ్యా! ఇద్దరి పిల్లలూ ఎదిగున్నా ఎ. ఈ రోజుల్లో ఆడపిల్లల పెళ్ళిళ్ళంటే మాటలతో కా . నీకు 'వాణి, రాజి'లో ఎవరువచ్చితే వాళ్లనే చేసుకో! ఒకళ్ల బరువయినా దింపినవాడవవుతావు. మా పెళ్ళిళ్ల ోసరం నువ్వు ఎంత కష్టపడి డబ్బు పేకరించావో మాకు తెలీనిదికాదు. మేము ఒకళ్ల పిల్లని చేసుకుంటే ఇంకొక ం బాధపడుతామను కోకు! ఎవళ్లని చేసుకున్నా మా కిద్దరికీ సంతో: మే! మా పిల్ల సుఖ పడుతుందని మాకు తృప్తిగా వుంటుంది. ాదనకు!'' అంటూ ఇద్దరూ ఒక్క మాటగా చెప్పారు.

వెంకట్రావు ఏమీ అనలేకపోయాడు. ారం రోజులు, పది రోజులు దాటాయో లేదో కాత్యాయని విశాల జ ులు వ్రాసారు. ఇద్దరి పిల్లలు కూడా మామయ్యని పెళ్లిచేసుకుందుకు ష్పుకున్నారుట! బావ గార్లు కూడా. మేము వ్రాస్తే ఏమన్నా అన ంటాడేమో! మీరే వ్రాయండి అన్నారుట! అంచేత తన నిర్ణయ చెప్పమని వ్రాశారు. పెద్దన్నగారూ, తల్లీ కూడా ఎన్నాళ్లీ ఒంటరికన ? చెల్లెళ్లిద్దరూ కూడా కూతుళ్ల పెళ్ళిళ్ల గురించి బెంగపడుతున్నారు. ఎవర్నో ఒకర్ని పోనీ నువ్వు చేసుకోకూడదా! నువ్వు ఎరుగున్న పిల అయితే నీ గురించి ఏ సంకోచం మనములో పెట్టుకోదు!'' అం ా వ్రాసుకువచ్చారు. వెంకట్రావుకి మతిపోయినంత పనయింది. అ దరిదీ ఒకటే మాట! తన కాలంలో పెళ్లి చేసుకునేవుంటే తనకి ాణికి, రాజికి ఈడు అయ్యే కొడుకులుందురు. అల్లాంటి తను వాళ్ల పెళ్లి చేసుకోవటమా! ఛఛ! చివరికి తెలుగు దేశంలో ఆడపిల్లల తల్లి ిద్రులు ఎంతలా దిగ జారేరు? ఎవరో ఒకరు తమ ఆడపిల్లల మెడ పుస్తె కడితే చాల్ను అన్న పరిస్థితికి వచ్చేరన్నమాట! ఈ ఆలో నలోనే నాలుగయిదు రోజులు తలమునకలు అయ్యేడు వెంకట్రావు. ఒక రోజు హఠాత్తుగా తల్లి దిగింది.

''ఏమిటే అమ్మా! హఠాత్తుగా వచ్చేవ వదిన, పిల్లలు కులా సానా!'' అన్నాడు.

''ఆఁ. అంతా కులాసేరా! 'కాచి' ఃు వ్రాసింది. నువ్వు ఒక్కడివీ వుండలేకుండా వున్నావంటూను. ః ే! వాణిని చేసుకోమని చెప్పమనీ వ్రాసిందిరా! వాణి పల్లెటూరి పి , అయినా ఒళ్ళువంచి ఇంటెడు చాకిరీ చేస్తుంది. ఖారీ పిల్ల. నీకు దానికీ తేడా వున్నట్లే




అగుపించదు. 'రాజి' కాలేజీలో చదువుతోంది. దానికి కొంచెం నాజూకుతనం ఎక్కువ! అయినా కేశవరావు కొంచెం జాగ్రత్త కలవాడు. అయిదారువేలు దాచేవుంటాడు. గుట్టుకల మనిషి! పాపం! జోగారావు భోలా శంకరుడు. 'వాణి'ని చేసుకుంటే ఇంటికి పెద్ద ఆడపడుచు సంతోషపడుతుంది.'' అంది తల్లి.

''నీకేమన్నా మతిపోయిందే అమ్మా! అందరూ ఒకటే పల్లవి పాడుతున్నారు! పసిపిల్లలతో నాకు పెళ్లేమిటి?'' అన్నాడు వెంకట్రావు.


''ఆడపిల్లా, తోటకూరా! అన్నారు. పసిపిల్లలేమిట్రా! ఎదుగున్న పిల్లలకి! నాకూ, మీ నాన్నగారికీ పదిహేనేళ్ళ వారా వుంది. తెలుసా!''

''ఆ రోజులు వేరులే! ఆ రోజుల్లో ఆడవాళ్లకీ, గానుగెద్దులకి పెద్ద తేడా ఏమీ వుండేదికాదు. ఈ రోజుల్లో ప్రతీ ఆడపిల్లా తన గురించి కొంచెమన్నా ఆలోచించుకోకుండా వుండదు. నువ్వేమటుకు మనుమరాళ్లే కోడలుగా రావాలనే చాదస్తం పెట్టుకోకు!''

''నాకెందుకురా బాబూ! సంసారం చేయాల్సివాడివి నువ్వు! నీకు నచ్చినదాన్నే కట్టుకో! నేనెప్పుడన్నా నీ మాటకు ఎదురు చెప్పానా!'' అంది తల్లి. ఆ రోజు ఆఫీసులో వనజని చూసేసరికి తమ ఇంట్లో అయిదారు నెలలుగా రాజుకుంటూన్న తన వివాహ సమస్యకి పరిష్కారం దొరికిందనిపించింది. అంతే! మూడు ముక్కలూ వ్రాసి వనజ చేతికిచ్చేసాడు!

ఆఫీసుకి వస్తూనే వెంకట్రావుకేసి చూసింది. చామనచాయలో పొడుగ్గా వుంటాడు. సూటయిన ముక్కు, చురుకయిన కళ్లు, నొక్కులున్నా చెంపలమీదే కాని నడినెత్తిన బట్టతల అయ్యే సూచనగా, పలచగా వున్న జుట్టూ, ఖరీదయిన పాంటూ, షర్టు వేసుకున్నా, ఆ బట్టలు అతనికి నప్పనట్లు, ఎరువు పుచ్చుకున్నట్లు వుంటాయి. వెంకట్రావు వనజకేసి చూడకుండా తన పని తను చేసుకుంటూ కూర్చున్నాడు.

''పిగొచ్చింది కాబోలు అబ్బాయికి'' అనుకొంది వనజ. లంచ్ అవర్లో దాదాపు ఆఫీసు అంతా ఖాళీ అయిపోతుంది. అప్పుడు వెంక




ట్రావు టేబుల్ వద్దకు వచ్చింది.

"నిన్న అల్లా వ్రాయటంలో ఉద్దేశ్యం ' అంది.

"ఉద్దేశ్యమే వ్రాసాను కదా! వ్రాయ ంలో ఉద్దేశ్యం అంటూ మొదలెట్టారేమిటి?"

"ఎవరికిపడితే వాళ్ళకి అల్లా మీ ఉద్దే లు వ్రాసేయటమేనా!" ఆఫీసులో వాళ్ళు ఒక్కొక్కళ్ళు వస్తున్నారు. అ చూసి, "ఇంక గట్టిగా మాట్లాడకండి! నాకు తోచినది వ్రాసాను. మీ అభ్యంతరాలు ఏమన్నా వుంటే ఆనక మాట్లాడుదాం వెళ్ళండి!" అనా ను.

"ఏమిటండోయ్! బ్రహ్మచారులిద్దరూ హస్యాలు!" అన్నాడు నాగశర్మ.

"బ్రహ్మచారులకి కాకపోతే మీకుం యా రహస్యాలు?" అన్నాడు వెంకట్రావు.

"అందరికీ ఉండొచ్చును. అయితే హ్మచారులకుండే రహస్యాలు రమ్యమైన కథలవుతాయి. సంసారులు డే రహస్యాలు తీర్చలేని వ్యధలవుతాయి. అంతే తేడా!" అంది తి.

"హియర్, హియర్. బాక్సాఫీసు మ అన్నారు కాంతిశ్రీ గారు." అన్నాడు నాగశర్మ. వనజకు కో వస్తుందేమో అనుకున్నారు లీల, శాంత. కాని తలవంచుకుని. వ్వుకుంటూన్న వనజని చూసి లీల, రమణ కూడా ముక్కుమీద వే వేసుకున్నారు. ఇన్నేళ్లాయి వనజ స్మితవదనం వాళ్లెవరూ చూడలేదు మరి!

సాయంకాలం వనజ కాస్త దూరం దాకా ఆగి, నాలుగు అంగల్లో వనజని కలుసుకున్నాడు.

"మీ ఖర్మాన్న మీరు అలా వెళ్లిపోతా టండీ!" అన్నాడు.

"వెళ్ళక ఏం చెయ్యమంటారు?"

"నా ప్రశ్నకు జవాబు ఏదీ?"

"నిజంగా జవాబు కావాలనే వ్రాసారా?"

"చూడండి వనజగారూ! అల్లరిచిల్లరి తలు వ్రాయటానికి నేనేం చిన్న పిల్లాడిని కాను. నా ఉద్దేశ్యం అంతకన్నా అందంగా మీ మనస్సుకి హత్తుకునేలా వ్రాయటానికి నేను ఊహల్లో ఊయలలూగే రచయితని కాను. ఈ విషయాలు ఇల్లా రోడ్డుమీద మాట్లాడుకోవటం బాగుండదు. మీరు మా యింటికి వచ్చినా సరే! నన్ను మీ ఇంటికి రానిచ్చినా సరే! ఏం చేద్దామంటారు?"

"మీ ఇంటికే వెళ్దాం పదండి!" అంది వనజ. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

"అమ్మ లేనట్లుంది. ఇదీ ఒకందుకు మంచిదే లెండి!" అన్నాడు వెంకట్రావు.

"అమ్మగారు వచ్చేరా?"

"అవును. ఊరికే రాలేదు. నాకు పెళ్లి చేసితీరాలని పట్టుదలతో వచ్చింది. అందుకనే మీకు అల్లా వ్రాయాల్సివచ్చింది."

"ఇన్నాళ్ళూ లేని తొందర ఇంత హఠాత్తుగా ఎందుకు వచ్చిందో!" అంది వనజ వేళాకోళంగా.

వెంకట్రావు తన చెల్లెళ్ళ నిర్ణయాలు, బావమరుదుల సలహాలూ, పెద్ద చెల్లెలి కూతురికి తల్లి రికమెండేషనూ. అన్నీ చెప్పుకువచ్చేడు.

"అన్నయ్యది పెద్ద సంసారం. వదిన ఎప్పుడూ ఏదో రోగం అంటూ వుండేది. చెల్లాయిలు చిన్నవాళ్లు. ఉన్న ఆస్తికి రెట్టింపు అప్పులూ! ఇవి అన్నీ చక్కబెట్టి చెల్లాయిల పెళ్లిళ్లు చేసి ఒక్కొక్క అప్పే తీర్చుకుంటూ వచ్చేసరికి నేను పెళ్ళికొడుకుల లిస్టులోంచి పెద్దమనుష్యుల జాబితాలోనికి ఎక్కివోయాను. ఇంట్లో వంటకు అమ్మ వున్నన్నాళ్ళూ ఆడదాని అవసరం తెలిసేదికాదు. నాకిక్కడ తోచటం లేదు. అన్నయ్య, వదిన, నలుగురు పిల్లాజెల్లాతో వున్నారు. అక్కడ వుంటే నాకు కాలక్షేపం అవుతుంది. వదినా ఒక్కర్తి చేసుకోలేకుండా వుంది. ఒంటరినాడివి నీకు ఎల్లానో అల్లా గడుస్తుంది అంటూ అమ్మ అన్నయ్యవద్దకు వెళ్ళిపోయింది. ఈలోగా చెల్లాయిల పిల్లల పెళ్ళి గొడవ వచ్చిపడింది."

"అది సరేలెండి. నన్నే అడగాలని ఎందుకు అన్పించింది!"

"నేను ఈ ఆఫీసుకి వచ్చిన కొత్త రోజుల్లోనే మీరు అవివాహితులని విన్నాను. ఆడవాళ్లు ఇంతదాకా అవివాహితలుగా వుండటం చాలా అరుదయిన విషయం. మీ సమస్యలేమిటో, మీరెందుచేత ఇంత వరకూ అవివాహితులుగా వుండిపోయేరో నేను ఇతరుల ద్వారా వినటం నాకు అసహనంగా వుంటుంది. ఊరికే మీరు మీ స్వవిషయాలు నాతో చెప్పుకోగలిగినంత చనువు మనిద్దరి మధ్యా ఏర్పడలేదు. ఈ ప్రపోజల్‌వల్ల మీరు నాకు అంగీకారం తెల్పినా, తెల్పకపోయినా మీ స్వవిషయాలు కొన్నయినా మీరు చెబుతారు కదా!"

"అంతేనా! కేవలం నా విషయాలు వినటానికేనా!"

"పూర్తిగా అదికాదు. నిజంగా మీరు ఒప్పుకుంటే మిమ్మల్ని..."


"నేను ఒకవేళ మన పెళ్ళి వీలుకాదు అంటాననుకోండి. అప్పుడేం చేస్తారు?"

"మీరు వీలుకాదంటే ఏం చేయాలో ఇంకా ఆలో చించలేదు. అసలు వీలుకాని దెంద ముంగ చెప్పండి."

"ఏమిటో జబర్దస్తీ!"

"జబర్దస్తీ ఏం కాదు! విచిత్రంగా ... రికోసం ఒక రంలా ఇన్నాళ్ళూ వుండిపోయేం. ఎ ... కారణాలు వాళ్ళకుంటాయి అనుకోండి. ఇక మ ... ను ఒకటిగా జీవించి చూస్తే ఎల్లాగుంటుందో! మరీ ... అని అమా యకమయిన కన్నెపిల్లల జీవితాలని ... డుచేయటం కంటే. వాళ్ళాగే ఏవేవో సమస్యల వల ... లో చిక్కు కుని ఇన్నాళ్ళు ఒంటరిజీవితం గడిపిన మి ... ల్ని నా జీవి తానికో తోడుగా చేసుకుంటే బాగుంటు ... పించింది."

"నేను కాదన్నంత మాత్రాన తెలు ... దేశంలో ఆడవాళ్ళ కరువులేదులెండి! మీరు వూ ... అం ... ంతమాత్రాన మీ పాదాలమీదకే వడేస్తారు ఆడపిల్లల్ని!




"ఇప్పుడు కూడా సగం ఆ ... యంతోనే వెంటనే పెళ్లి చేసేసుకోవాలని నిర్ణయించుకున్నాను. నే ... మునపట్లాగే వుంటే మా చెల్లెళ్ళ భర్తలు వయాన్నో, భయాన్నో ... ఆ పసికూనలని నా మెడకు కట్టేయటానికి సిద్ధపడుతారు. గట్టిగా తి ... క్కరించానా, మా చెల్లెళ్లని సాధించివేస్తారు జన్మంతా! అంచేత ... వయసుకు, ఉద్యోగానికి, అన్నిటా సమానమయిన మిమ్మల్ని అడ ... లనిపించింది. అడిగాను."

"ఎవరికో భయపడి పెళ్లి చేసు ... డమేమిటి! మీకు నిజంగా చేసుకోవాలని వుంటే చేసుకోవాలి కాని!"

"నిజంగా కాక అబద్ధంగా చేసు ... టానంటున్నానా!"

"అయినా మీలో ధైర్యం తక్కు ...!"

"ఇంకా ఏం ధైర్యం చేయాలం ..."

"నేను చిన్న పిల్లలని పెళ్లి చేస ... ను. నా వయసువాళ్లనే చేసుకుంటాను. అని ఖచ్చితంగా ఎందు ... చెప్పలేరు!"

"చెప్పటం ఎందుకు! చేసుకునే ... సిద్ధమనుకున్నాను. మాట లెందుకు చేతలు కావాలిగాని!"

"సర్లెండి! అయితే నా సంగతు ... న్న మీకు కావాలిగా!"

"మీ విషయాలు నా కనవసర ... నాకోసరమే ఇన్నాళ్ళూ కన్యగా మిగిలిపోయేరనుకుంటాను. మీ ... ంగీకారం చాలును నాకు."

"ఇప్పుడు పెళ్లి తొందరలో ... ల్లాగే అంటారు. ఇందాక మీరే అన్నారుగా! ఈ ప్రపోజల్‌వల్ల ... నా విషయాలు కొన్నయినా బయటికి వస్తాయనీ చెబుతాను వినండి!" ... అంది వనజ.

"నాకేమీ అంత ఇంటరెస్ట్ లేదన ... గా!"

"ఏమీ ఇంటరెస్ట్ లేకుండానే ... ల్లాంటి తొందర నిర్ణయం ఎందుకు తీసుకున్నారు!"

"అదీ చెప్పలేను!"

"సర్లెండి! మాకు నలుగురు ... అక్కలున్నారు. ఇద్దరన్న లున్నారు. అందరికీ చాలా చిన్నప్పు ... పెళ్లిళ్లు అయిపోయాయి. అన్నలతో సమానంగా చదువుకున్నదాన్ని ... మా ఇంట్లో నేనే! బి.ఏ. మా చిన్నన్నది ఒకసారి తప్పింది. ఆ ... నేను బి.ఏ. ఫస్ట్ క్లాసులో ప్యాసు అయ్యాను. ఇంట్లో మగపిల్ల ... తో సమానంగా చదువులో ముందుకు రావటం చూసి, మా అక్కలూ, అన్నలూ, నాన్న, అమ్మ అంతా మా వ ... జకు అది నచ్చదు, ఇది నచ్చదు అంటూ నన్ను ప్రత్యేక అభిమానంతో చూసేవారు. నలుగురయిదుగురు పిల్లలున్న కుటుంబంలో కాస్త ఆకర్షణగా వున్నా కొంచెం చదువులో శ్రద్ధ చూపించినా, ఆ పిల్లలనే తక్కిన వారికన్నా ప్రత్యేక అభిమానం చూపించటం జరుగుతూవుంటం సహజమే! ప్రతి ఏడాదీ అన్నలకన్న ఎక్కువ మార్కులతో ప్యాసయే నన్ను చాలా గొప్పదాన్నిగా చూసే వారు. అక్కలకి పెళ్లిళ్ల అయ్యాయి. అన్నలకి కూడా ఉద్యోగాలు రాగానే పెళ్లిళ్ల చేసేసారు. నాకు అనుకోకుండా వున్న వూళ్లో మన ఆఫీసులో ఉద్యోగం దొరికింది. ఉద్యోగం చేసుకుంటున్న, చదువు కున్న యువతి అంటే చాలామంది పెళ్లి చేసుకుందుకు ముందుకు వచ్చేవారు. ఆ సంవత్సరమే మా నాన్నగారు రిటయిరయినారు. ఎంతో మంది పెళ్లి సంబంధాలు చెప్పేవాళ్ళు. కాని మా వాళ్ళకి ఒకళ్లూ నచ్చే వాళ్లు కారు. "అబ్బె! ఆ అబ్బాయి మన వనజకంటె పీలగా వుంటాడు. ఇతను దొక్కులా వున్నాడు! సుబ్బారావా! ఉద్యోగం మంచిదే కాని, ముఖంలో ఉద్యోగం చేస్తున్న కళ లేదు! మాధవ రావుకి లక్షల ఆస్తి వుంది కాని డిగ్రీ లేదు." ఇలా ఒకళ్ల తర్వాత ఒకళ్లు వస్తూవుంటే వంకలు పెడ్తూవుండేవారు. అక్కలు, అన్నలు, అమ్మా, నాన్నా అంతా కలిపి ఎవరో ఒక అందాల రాజకుమారుడినీ, అపార ధనవంతుడినీ నా కోసం వెతికి తెస్తారనీ కలలు కంటూ మురిసిపోయేదాన్ని! మా వాళ్లకి నా మీద వున్న ప్రత్యేకాభిమానం చూస్తూన్నకొద్దీ నా మనస్సు విపరీతమయిన గర్వంతో పొంగిపోయేది. నా మనసుకు దగ్గరవుదామన్న కోరిక తెలిపిన ఏ మగవాళ్లని చూసినా, నాలో అహం పొంగి బుసలుకొట్టేది. వాళ్లంతా నా కళ్లకి ఈగల్లాగో, దోమల్లాగో కనపడేవారు. అన్నలు ఉద్యోగాలతో, పెళ్లాలతో వేరే ఊళ్లకి వెళ్లిపోయేరు. అక్కలు తమ తమ స్వంత సంసారాలతో పీకలవిండా మునిగిపోయివున్నారు. క్రమక్రమంగా అమ్మా, నాన్నా కూడా "పోన్లెద్దూ! హాయిగా ఉద్యోగం చేసుకుంటోంది." అన్నట్లుగా వుండిపోయేరు. ఇప్పుడిప్పుడు ఒకటీ అరా ఎవళ్లన్నా సంబంధాలు చెప్పినా, తీరా వయసు దగ్గరకు వచ్చేసరికి ఆ పుణ్యపురుషుడు కాస్తా

నాకన్నా చిన్నవాడై యుండేవాడు. అంచేత 'మా అమ్మాయి వయసుకి
చాలదండీ!''అని ధైర్యంగా చెప్పలేక, "ః అమ్మాయి ఇప్పుడప్పుడే
చేసుకోను అంటోంది,'' అనేవారు. నాకన చిన్నవాళ్లు అయినా సరే
నేను చేసుకుంటాను అని ఎలా అంటాను! ఇంక మా యింట్లోవాళ్లు,
నేను ముచ్చటపడి నగ చేయించుకున్నా. ః కొనుక్కున్నా. "ఒసే
వనజా! ఈ నెక్లెసు చాలా బాగుందే! ఎటు నువ్వు ఆఫీసుకు వేసుకు
వెళ్ళవు కదా నాకియ్యవే! ఒసే ఈ చీర చా బాగుంది. నువ్వు నెల
అయ్యేసరికి ఓ కొత్త చీర కొనుక్కుంటావు మీ బావ చీర తెమ్మంటే
ఇప్పుడెందుకు అంటూంటారు. ఈ చీర కియ్యవుటే!'' అంటూ
బ్రతిమాలి వాళ్ళ ఇళ్ళల్లో ఈతిబాధలు చెప్పి ాగేస్తూవుంటారు. ఇంక
అన్నయ్యలు, వాళ్ళ జీతాలన్నీ ఇన్‌స్టాల్ ె ట్లు కట్టేస్తో వుంటారు.
స్టీలు బీరువాలు, సీలింగు ఫాన్లు, ఫ్రిజ్‌లు, ప ీరలు, సోఫా-కం-బెడ్లు,
అన్నీ వాళ్ళకి కావాలి. నేను కుక్కర్ కొన ్కుంటే, "వనజా! ఇది
చాలా బాగుందే! మాకియ్యవే! నీకెలాగూ ంట చేసుకునే అవసరం
లేదు కదా! అమ్మ ఎలానూ చేసిపెట్టుతోంద నీకెందుకు?'' అంటూ
పట్టుకుపోయాడు చిన్నన్నయ్య పిల్లలూ సంసారం లేనివాళ్ళకి
మిగతా సరదాలు ఏవీ వుండకూడదు. ) కొనుక్కున్నా "మీ
కెందుకు, మీకెందుకు'' అంటూ వుంటారు. ఆర్జన వుండటంచేత
మన ఆర్జనతో వాళ్ళకి అవసరం వుండ ంచేత కాని లేకపోతే,
సామాన్లు, సరదాలే మీకెందుకు. మీకెందుకు నేవాళ్లు అసలు. "మీ
కెందుకే బ్రతుకు?'' అని అన్నా మనం శ్చర్యపడనక్కరలేదు.
అందుకనే నాకు ఎవళ్ళతోనూ స్నేహంగా, చనువుగా వుండటానికి
మనస్కరించదు. ఎవళ్లతోనయినా కాస్త చనువుగా వున్నామా,
"మీకేమండీ! హాయిగా ఏ బాదరబందీ కుండా స్వతంత్రంగా
వున్నారు.'' అంటూ వాళ్లు సంసారంవల్ల ః తోన్న ఈతిబాధలన్నీ
వర్ణించటం మొదలుపెట్టారు. "మీరు అదృష్ట ంతులండీ!'' అంటూం
టారు. ఈ మాటలకి జవాబు చెప్పటంకంటే ళ్లతో మాట్లాడకుండా
వుండటం మంచిది.'' అంది వనజ. ఇంతసేః ముగ్ధదృష్టితో చూస్తూ
కూర్చుండిపోయేడు వెంకట్రావు. అందరు అనుకున్నట్లు అహం
భావి కాదు వనజ. కళ్లజోడు వెనకాతలి ాటుక కళ్లల్లో వున్న
నిర్వేదం ఎవరు గుర్తించగలుగుతారు? ఆ ో మంచి మనసూ,
నిర్మలమయిన అంతఃకరణా వుంది. తాను నుభవించిన మానసిక
ప్రవృత్తి నిర్భయంగా చెప్పింది. పెద్దవాళ్లు న్నవాళ్లలో ఆశయాలు
అయితే పురివిప్పేటట్టు చేయగలిగారు. కాని ఆశయసాధనకి తగిన
విధంగా చేయూతనివ్వగలిగితే కాని, చిన్నవాః ఆశయాలు నెరవేరవు
అనుకున్నాడు.

"ఇవన్నీ మీ స్వవిషయాలు. నాకు ః ు నేను కోరుకున్న
విధంగానే వుంటుందని వూహించుకుంటున్నాన '' అన్నాడు.

"చెబుతున్నాను. తొందరపడకండి! ః ాన్నెళ్లూ మా వాళ్లంతా
ఊపుతూ వచ్చిన ఊహల ఊయలలో ఊగాను ఆశల పల్లకీ ఎక్కాను.
ఇంచుమించు స్త్రీ జీవితంలో అత్యంత మధుర యిన, సౌందర్యవంత
మయిన కాలం నాకు గడిచిపోయినట్లే! ప్పుడాఆరేళ్లు నిండు
తున్నాయి. ఈ వయస్సులో నేను పెళ్ళిమాట ితే నలుగురూ నవ్వు
కుంటారు. ఇంతకాలం నేను నలుగురిలో ః ఎత్తుకునే గర్వంగా
జీవించాను. ఇప్పుడు సగం ముఖ్యమయిన జీవితం గడిచాక నలు
గురిలో తలవంచుకునే పని ఎందుకు చేయాలి చెప్పండి!'' అంది
వనజ.

వెంకట్రావు గతుక్కుమన్నాడు వనజ నిశ్చయం విని.

"ఇదేనా మీ అభ్యంతరం!'' అన్నాడు చివరికి బాగా
ఆలోచించి.

"ఏం? మీకు ఇంకా పెళ్ళి ముచ్చట కావాలనుందా?''

"నేను ఒకటి చెబుతున్నాను. జాగ్రత్తగా వినండి. మీ అమ్మా
నాన్నా పెద్దవాళ్లయిపోయేరు. చివరిదశలో మీరు కన్యగా మిగిలి
పోవటం వాళ్లని మరింత కృంగదీస్తుంది. లోకంలో ఎవరు నవ్వినా,
నవ్వకపోయినా మీరు వివాహం చేసుకోవటం మీ నాన్నగారికీ, అమ్మ
గారికీ ఈ వృద్ధాప్యంలో మనశ్శాంతినిస్తుంది. మీరు లేనిపోని శంకలు
పెట్టుకోకండి! ఇప్పుడు నవ్వినవాళ్లెవరూ మీ జీవితం చివరిదశలో
మీకు తోడు వుండరు. మనం ఎంత ఆర్జించిపెట్టినా, వాళ్లకి ఎంత
సేవలు చేసినా చివరిదశలో మనకోసం మన స్నేహితులు కానీ,
బంధువులు కానీ బాధపడరు. మనకదృష్టంలేక పిల్లలు లేకపోయినా,
శరీరం పంచుకున్నందుకు భర్తాభార్యా ఒకరికోసం ఒకరు బాధ
పడతారు సహజంగా!''

"జీవితం చివరిదశలో పెళ్లి చేసుకున్నా సిగ్గుపడాల్సిన అవ
సరం లేదంటారు?''

"సిగ్గెందుకు పడాలి? మనం బాల్యచాపల్యంవల్ల కాని, ప్రేమా
వ్యామోహంవల్ల కాని ఒక ఇంటివాళ్ళమవటంలేదు. జీవితంలో ఒకరి
కొకరం తోడుగా వుంటాం. ఎవళ్ల ఆర్జనపట్ల వాళ్ళకి పూర్తి స్వేచ్ఛ
వుంటుంది. ఒకరి ఇష్టాలని ఒకరం మనస్ఫూర్తిగా అంగీకరిస్తూ
జీవితం చివరివరకూ కలిసి వుండటానికిది ఒక ఒప్పందం మాత్రమే!
ఇందువల్ల మీ బంధుజాలంనించీ, నా బంధుజాలంనించీ మనకు పూర్తి
స్వేచ్ఛ లభిస్తుంది.'' అన్నాడు.

"సరేనండి! అయితే అంగీకరిస్తున్నాను.'' అంది వనజ.

వెంకట్రావు వంటింట్లోకి నడిచాడు. పాలూ, నీళ్ళూ కలిపి
గాస్‌స్టవ్‌మీద వెచ్చబెట్టి ఇన్‌స్టెంట్ కాఫీ కలిపి రెండు కప్పుల్లో పోసి
తెచ్చాడు.

"అదేమిటి? కాఫీ మీరు కలిపారా! నేను కలుపుదును కదా!''
అంది వనజ.

"అతిథిచేత పని చేయిస్తామా?''

"నేను అతిథినా?''

"రిజిస్ట్రేషన్ అయ్యేదాకా మీరు నాకు అతిథులే!''

"రిజిస్ట్రేషనా!''

"పోనీ దేవాలయంలో ముచ్చటగా మూడు ముళ్ళూ!''

"బాగానే వుంది!'' నవ్వుకున్నారు ఇద్దరూ.

అయితే ఇది ప్రేమ కథ కాదు. సంసార కథ కాదు! స్వేచ్ఛగా,
నిష్పూచీగా, హాయిగా చీకూచింతా లేకుండా గడపవచ్చని భావించిన
వీళ్ళ దీర్ఘకాల ఏకాంత జీవనంలో వచ్చిన అనేకానేక విచిత్ర సమస్య
లని తట్టుకుని ఒంటరిగా నిలబడలేక జీవితానికో తోడు వుండటంవల్ల
చాలా నిష్పూచీగా జీవితం గడపవచ్చునని భావించే ఒకానొక అర్భకుల
కథ ఇది!

★